ఎల్కతుర్తి సభకు బీఆర్ఎస్ నేతల సన్నద్ధం



డిచ్‌పల్లిలో పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు

- ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- తొమ్మిది నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులను తరలించేందుకు ఏర్పాట్లు
- నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్న పార్టీ నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా బీఆర్ఎస్ కార్యక్రమాలు

నిజామాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజితోత్సవాలకు ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలు సన్నద్ధమవుతున్నారు. సభకు భారీగా కార్యకర్తలు తరలి వెళ్లే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌చార్జిలు సమావేశాలు నిర్వహించడంతో పాటు ముఖ్య నేతలంతా హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా నేతలు సిద్ధమవుతున్నారు.

జనాన్ని తరలించేందుకు నేతల ప్రయత్నాలు

ఉమ్మడి జిల్లా పరిధిలో బాల్కొండ నుంచి ఎమ్మెల్యేగా ప్రశాంత్‌రెడ్డి కొనసాగుతుండగా మిగతా ఎనిమిది నియో జకవర్గాల పరిధిలో మాజీ ఎమ్మెల్యేలతో పాటు సీనియర్ నేతలు ఉన్నారు. వీరంతా జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు హన్మకొండ సభకు ఇప్పటి నుంచే జనాన్ని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారీగా సమావే శాలను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, షకీల్, గంపగోవర్ధన్, సురేందర్, హన్మంత్‌షిండేతో పాటు ఇతర నేతలు పాల్గొంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగే సమావేశాల్లో ఎమ్మెల్సీ కవిత, రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. పార్టీ రజతోత్సవాలను సంవత్సరం పాటు నిర్వహించనుండటంతో గ్రామ, మండల స్థాయిలో క్యాడర్‌ను పటిష్ఠం చేసేందుకు దృష్టి పెట్టారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఐదువేల వరకు ముఖ్య కార్యకర్తలను ఉమ్మడి జిల్లా నుంచి వరంగల్ సభకు తీసుకువెళ్లే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలను క్యాడర్‌కు వివరిస్తూనే అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో మరింత బలోపేతం అయ్యేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థలే ఎజెండాగా ముందుకు పోతున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పోటీ ఉండనుండటంతో ఇప్పటి నుంచే ఈ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. క్యాడర్‌ను అన్ని కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చేయడంతో పాటు గ్రామ, మండల స్థాయిలో ఇన్‌చార్జిలను నియమించి పాల్గొనే విధంగా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన వారిని గుర్తించి వారికి బాధ్యతలను అప్పచెబుతున్నారు. పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కీలకం కావడం వల్ల రజతోత్సవాల నుంచి పూర్తిస్థాయిలో కార్యక్రమాల్లో పాల్గొంటామని ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు తెలిపారు. ఇప్పటి నుంచే క్యాడర్‌ను బలోపేతం చేయడంతో పాటు కార్యక్రమాలు నిర్వహిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు మళ్లీ బలంగా మారుతుందని వారు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తమకు లాభం జరుగుతాయని తెలిపారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజల పక్షాన ప్రశ్నిస్తాం

- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- 27న ఎల్కతుర్తి సభకు బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని పిలుపు



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ మోసాలను ప్రజల పక్షాన ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ ఉందని ప్రజలకు భరోసా ఇచ్చేలా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చి వరంగల్ సభను విజయవంతం చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. డిచ్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, అభివృద్ధి కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, 24ఏళ్లు పూర్తి చేసుకొని 25 ఏళ్లలో అడుగిడుతున్న సందర్భంగా సంవత్సర కాలం పాటు రజితోత్సవాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న బహిరంగ సభ ఉంటుందన్నారు. కేసీఆర్ పాలనలో తలసరి ఆదాయంలో తెలంగాణను దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా, జీఎస్టీ అభివృద్ధిలో కూడా దేశంలో 3వ స్థానాన్ని కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి 16నెలల పాలనలో తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం 11వ స్థానానికి పడిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో మోసాపూరిత హామీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు రేవంత్‌రెడ్డి మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు పోరాడలన్నారు. కేసీఆర్ సైనికులుగా బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకోసం కాంగ్రెస్‌ని గ్రామాల్లో నిలదీయాలన్నారు. వరంగల్ సభ విజయవంతం చేయడానికి రూరల్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఈ నెల 15న డిచ్‌పల్లిలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బాజిరెడ్డి జగన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు తప్పనిసరి



- పాత వాహనదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిజామాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను తప్పనిసరి చేసింది. పాత వాహనాలకు కూడా ఈ ప్లేట్లను బిగించుకోవాలని ఆదేశించింది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను బిగించుకుంటే సేఫ్టీతో పాటు నకిలీ ప్లేట్లకు అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2019 ఏప్రిల్ 1 ముందు ఉన్న వాహనాలు ఈ నెంబర్ ప్లేట్లను బిగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను తప్పనిసరి చేసింది. ఇది ఎప్పటి నుంచి అమలు చేస్తారు?

జిల్లా రవాణాశాఖ అధికారి: ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 2019 ఏప్రిల్ 1 నుంచి అన్ని వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్లను వేస్తున్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు, మోటార్ క్యాబ్స్ ట్రాక్టర్లు, త్రీ వీలర్స్, బస్సులతో పాటు ఇతర వాహనాలకు వీటిని వేస్తున్నారు. సెప్టెంబర్ 30 లోపు నెంబర్ ప్లేట్లను మార్చుకోవాలి.

ఆంధ్రజ్యోతి: హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ల కోసం పాత వాహనదారులు ఏ విధంగా నమోదు చేసుకోవాలి. జిల్లాలో ఎన్ని వాహనాలు ఉన్నాయి?

ఆర్టీవో: జిల్లాలో ఈ వాహనాలు అందరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. వాహనాల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుంటే వాహనం కొన్న డీలర్ వద్దకు ఈ నెంబర్ ప్లేట్లు వస్తాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లాలో 2019కి ముందు 10,557 పాతవాహనాలు ఉన్నాయి. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 5024, ఆర్మూర్ డివిజన్ పరిధిలో 2572, బోధన్ డివిజన్‌లో 2963 వాహనాలు ఉన్నాయి. ఇవేకాకుండా 2018కి ముందు జిల్లాలో లక్షా 25వేల 665 వాహనాలు ఉన్నాయి. వాటికి కూడా ప్రభుత్వం ఇచ్చే నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లను మార్చుకోవాలి.

ఆంధ్రజ్యోతి: హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ల వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తారా?

ఆర్టీవో: జిల్లాలో అన్ని డీలర్ల వద్ద కొత్త వాహనాలు కొనే వారందరికి హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లనే అమర్చుతున్నారు. ఈ విధానం 2019 నుంచి కొనసాగుతోంది. అంతకుముందు వాహనాలకు లేకపోవడం వల్ల ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటిపైన డివిజన్‌ల వారీగా వాహనదారులకు అవగాహన కల్పిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఆన్‌లైన్‌లోనే అన్ని నమోదు చేస్తే అనుమతులు ఇస్తున్నారా?

ఆర్టీవో: వాహనాల రిజిస్ట్రేషన్‌తో పాటు లైసెన్సులు, వాహనాల బదిలీలు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. స్లాట్ బుక్‌చేసుకున్న సమయం ప్రకారం రిజిస్ట్రేషన్‌లను చేస్తున్నాం. డ్రైవింగ్ లైసెన్సులు కూడా ఆన్‌లైన్ బుకింగ్‌కు అనుగుణంగానే పరిశీలించి లైసెన్సులు జారీ చేస్తున్నాం. ఆఫ్‌లైన్‌లో ఏ రిజిస్ట్రేషన్‌లు చేయడం లేదు.

ఆంధ్రజ్యోతి: రవాణా శాఖ పరిధిలో ఇంకా ఏజెంట్ల ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా?

ఆర్టీవో: రవాణా శాఖ పరిధిలో రిజిస్ట్రేషన్లకు ఏజెంట్ల ప్రమేయం లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని రవాణా శాఖ కార్యాలయాల్లో ఇదే విధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఎక్కడా వారి ప్రమేయం లేదు. స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. లైసెన్సులు తీసుకుంటున్నారు. ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తున్నాం.

ఉమ్మడి జిల్లాలో ఆసుపత్రుల అభివృద్ధికి
రూ.85 కోట్లు మంజూరు
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నిధుల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి
- త్వరలో జిల్లాలో పర్యటించి పనులను ప్రారంభించనున్న మంత్రి దామోదర రాజనర్సింహా

8


న్యూ అంబేద్కర్ భవన్
మరమ్మతులు మరిచిన అధికారులు
- పెచ్చులూడుతున్న పైకప్పు
- శిథిలావస్థకు చేరుకున్న భవనం
- పట్టించుకోని అధికారులు



8

హనుమాన్ జయంతికి
ముస్తాబైన ఆలయాలు

7
- విద్యుత్ దీపాలతో అలంకరణ
- హనుమాన్ శోభాయాత్రకు ఏర్పాట్లు
- కాషాయమయంగా నగర వీధులు



మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారు

- ఎంపీ ధర్మపురి అర్వింద్



మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారట ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాధవ నగర్‌లో 'ఛలో గావ్, ఛలో బస్తీ, ఛలో అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రహదారులు, పసుపు బోర్డులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఏడు నవోదయ స్కూళ్లకు కేంద్రం అనుమతిని ఇచ్చిందని, జిల్లాకు రెండు నవోదయలు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాకు చెందిన నాయకులు నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని గొడవలు పడటంతో సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. రాజకీయాలు మాని ప్రజలకు అందుబాటులో ఉండే స్థలంలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. గ్రామంలో ఉన్న మహిళలతో కాసేపు మాట్లాడారు. బీజేపీ పాలనపై మోదీ చేస్తున్న అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులా చారి, మాజీ కార్పొరేటర్లు మధు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో హనుమాన్ స్వాములు, హిందూ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ సాయి చైతన్య

హనుమాన్ జయంతి శోభాయాత్రకు భారీ బందోబస్తు

నిజామాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో శనివారం నిర్వహించనున్న హనుమాన్ జయంతి శోభాయాత్రకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జిల్లా పోలీసులతో పాటు ఇతర జిల్లాల నుంచి పోలీసులను రప్పించి పటిష్ఠ బందోబస్తుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరాల ద్వారా బందో బస్తును పర్యవేక్షిస్తూనే పూర్తి స్థాయిలో ప్రశాంతంగా జరిగేందుకు సీపీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. హనుమాన్ శోభాయాత్రలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పరిధిలో శోభాయాత్రలను నిర్వహించనున్నారు. వీటితో పాటు మండలాలు, కొన్ని గ్రామాల పరిధిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పోలీసులు మొత్తంగా 1300 మందిని ఈ బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్డు డైవర్షన్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి : సీపీ

బోధన్‌రూరల్: హనుమాన్ జయంతి ర్యాలీని ప్రశాంతంగా జరుపుకోవాలని సీపీ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం బోధన్‌లో హనుమాన్ స్వాములతో పాటు హిందూ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాలీ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఆధ్యాత్మికంగా ర్యాలీ నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌తో కలిసి హనుమాన్ ర్యాలీ తిరిగే రూట్‌ను పర్యవేక్షించారు. ఆయన వెంట బోధన్ సీఐ నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, ట్రాఫిక్ చందర్ రాథోడ్, రుద్రూరు సీఐ కృష్ణ, రూరల్ ఎస్సైతోపాటు ఎడపల్లి, రెంజల్, వర్ని, రుద్రూరు, కోటగిరి ఎస్సైలు ఉన్నారు.



బోధన్‌లో శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న సీపీ సాయి చైతన్య



సీపీకి సాయి చైతన్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ అర్వింద్

సీపీ సాయి చైతన్యను కలిసిన ఎంపీ అర్వింద్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పోలీసు కమిషనర్ సాయిచైతన్యను ఎంపీ ధర్మపురి అర్వింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన కోరారు. జిల్లాలోని పలు శాంతిభద్రతల సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు వినాయక్‌నగర్‌లోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మహాత్మ జ్యోతిభాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక రుగ్మతులను, దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలను నెలకొల్పి ప్రత్యేక కృషి చేశారని అన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటి వీడీసీలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పూలే జయంతి వేడుకల ద్వారా స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి వీడీసీలు కృషి కొనసాగిస్తే అభ్యంతరం లేదని అందుకు భిన్నంగా చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పాల్పడితే ఏ మాత్రం ఉపేక్షించబోమన్నారు. సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్‌తో చర్చించి చట్టప్రకారం చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. పూలే కృషిని కొనియాడారు. 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పోగొట్టేందుకు జ్యోతిబా పూలే చేసిన కృషిని కొనియాడారు. ప్రభుత్వం పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి స్రవంతి, నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, వినోద్, రవీందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కల్తీకల్లు నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి


బాధితులతో మాట్లాడుతున్న సభ్యులు

బీర్కూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కల్తీకల్లు తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కుల జిల్లా చైర్మెన్ విజయ భాస్కర్ రావు అన్నారు. ఈ నెల 7వ తేదీన బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల పరిధిలో కల్తీ కల్లు సేవించి సుమారు 92 మంది వరకు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయమై జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లో పర్యటించారు. దామరాంచలో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు రవీందర్, గంగారాం తనకు 10 వేల వరకు వైద్య ఖర్చులయ్యాయని వాపోయారు. ఆయన వెంట జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కటికేం రాజారెడ్డి, జిల్లా కన్వీనర్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు వెంటనే పని కల్పించాలి

నందిపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వెంటనే పనికల్పించాలని కోరుతూ శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె గంగాధర్, నాయకులున్నారు.

కమ్మర్‌పల్లి : వ్యవసాయ కూలీలకు పనిదినాలు తగ్గిపోయి గిట్టుబాటు కావడంలేదని, కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఏఐయూకేఎస్ , ఏఐపీకేఎమ్మెస్, పీవోడబ్ల్యూ ఆరోపించింది. ఈ మేరకు కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో కూలీలతో కలిసి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు సారా సురేష్, ఏఐపికేఎమ్మెస్ జిల్లా కోశాధికారి బి. అశోక్, పివోడబ్ల్యూ మండల నాయకురాలు వి. రాధ ఉపాది కూలీలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మోర్తాడ్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని గోవింద్‌రెడ్డి కాలనీకి చెందిన వడ్డే మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయనది నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ రూ. 5000 ఆర్థి సహాయాన్ని పంపించారు. ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్‌లు మహిపాల్, నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి తల్లికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వేల్పూర్‌లో 'గావ్‌చలో బస్తీ చలో'

వేల్పూర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో గావ్‌చలో బస్తీచలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భీమ్‌గల్ యోగేశ్వర నర్సయ్య హాజరై బీజేపీ యొక్క కార్యకలాపాలు ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏలేటి రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లాబిసెట్టి భానుచందర్, మండల ఉపాధ్యక్షుడు బేల్దారి నవీన్, భూత్ అధ్యక్షుడు ప్రసాద్, రాజ్‌కుమార్, మధు రాజు పాల్గొన్నారు.

కుకునూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

వేల్పూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కుకునూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీవో సాయిలు పరిశీలించారు. కేంద్రానికి వచ్చే పిల్లల హాజరు పట్టిక, ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న పౌష్టికాహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం తీరును పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్, ఆయాలున్నారు.

కత్తితో దాడి చేసిన నిందితుడికి రూ.10వేల జరిమానా

బోధన్‌రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని కల్లు బట్టిలో కత్తితో దాడి చేసిన నిందితుడికి రూ.10వేల జరిమానతో పాటు 5వేల రూపాయల నష్టపరిహారం బాధితురాలికి ఇవ్వాలని కోర్టు న్యాయాధికారి, అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి అజయ్‌దేవన్ కుమార్ తీర్పును వెల్లడించారు. కోర్టు లైజనింగ్ అధికారి శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ద్వారంగుల లక్ష్మి వడ్డెర కాలనీ బోధన్ నివాసురాలు. ఆమె భర్త గంగాధర్ మేస్త్రి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. జూన్ 8వ తేదీ 2024న మధ్యాహ్నం 12గంటల సమయంలో ఆమె భర్త బోధన్ పాత బస్టాండ్ వద్ద ఉన్న ఒకటో నెంబర్ కల్లుబట్టికి పోయే క్రమంలో గురుగోవింద్ నగర్‌కు చెందిన జీవన్ సింగ్ తగిలి కింద పడిపోయాడని తెలిపారు. అంతే కాకుండా అదే వ్యక్తి తన భర్త మెడపై కత్తితో దాడి చేయడం వలన గాయం అయిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్‌హెచ్‌వో వీరయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి చార్జ్ షీట్ కోర్టులో సమర్పించారు. దీంతో విచారణ జరిపిన న్యాయాధికారి ఐదువేల నష్టపరిహారం, పదివేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

పోయిన సెల్‌ఫోన్‌ల అప్పగింత

ఆర్మూర్ టౌన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 10 మంది బాధితులకు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ శుక్రవారం మొబైల్ ఫోన్‌లను అప్పగించారు. ఇటీవల తమ మొబైల్ ఫోన్‌లను బాధితులు పట్టణంలోజారవిడుచుకోవడంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అప్పగించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీధర్

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జక్కుల శ్రీధర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు సెర్యాల జగన్, కొత్తపల్లి రాములు తెలిపారు. ఆదివారం బార్ అసోసియేషన్ భవన్‌లో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా జక్కుల శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా గట్టడి ఆనంద్, ప్రధాన కర్యదర్శిగా జెస్సు అనిల్, కోశాధికారిగా గజ్జల చైతన్య, జాయింట్ సెక్రటరిగా మద్దుల గంగారాం, లైబ్రరి సెక్రటరీగా కుందరాం శ్రావణ్‌లు గెలుపొందగా వారిని బార్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జక్రాన్‌పల్లి, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి):సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ సుశీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలిగోట్ గ్రామంలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా పెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మార్కెట్‌ను తరలించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

భీమ్‌గల్ , ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో పండ్ల బండ్లను, కూరగాయల మార్కెట్‌ను వేరే చోటుకు తరలించాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్‌కు సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ ప్రాంతం ఇరుకుగా ఉండడంతో వచ్చిపోయే వాహనాలకు, ఇబ్బందులు కలుగుతుండటంతో పండ్ల దుకాణాలు, కూరగాయల మార్కెట్ ల వలన ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని వేరే చోటికి తరలించాలని కమిషనర్ కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అధ్యక్షుడు నీలం రవి, ఉపాధ్యక్షుడు బర్ల మోహన్, ప్రధాన కార్యదర్శి పర్స నవీన్, కోశాధికారి కాపు కుమ్మరి హరీష్, సలహా కమిటీ సభ్యులు ఉన్నారు.

ఘనంగా జ్యోతిబాపూలే జయంతి


మోర్తాడ్‌లో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నందిపేట, ఆంధ్రజ్యోతి : మండల కేంద్రంలోని తెలంగాణచౌక్ వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ, అఖిలభారత రైతు కూలీసంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా మహత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్స వాలను నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె గంగాధర్, మెడికల్ గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ఉన్నారు.

మోర్తాడ్ : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. పూలే ఆశయాలను కొనసాగిస్తూ బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ నాయకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మెండోర : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరిమూర్తి, బీసీ సంఘాల సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘాలు, దళిత యువకులు రవి, గణేష్, శివ, గణపతి, గంగాధర్, నర్సయ్య, రుషి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ : మాజీఎంపీపీ పస్కనర్సయ్య జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ కులసంఘ పెద్దలు, యువకులు బీఎస్పీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు సంజీవ్, ప్రభాకర్, ప్రసాద్, చిన్న ఊషన్న, ఉద్గిరి మధు, సమీర్, రాజు పాల్గొన్నారు.

డొంకేశ్వర్ : బావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన దర్శనీకుడు మహాత్మజ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యాంగౌడ్, నాగరాజు, అశోక్, సుమన్, తరుణ్ పాల్గొన్నారు.

భీమ్‌గల్ : మండలంలో నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, రవి, నితిష్, శ్రీను, సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : పూలే విగ్రహానికి మాజీ సర్పంచ్‌ల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షుడు గోర్త రాజేందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిద పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలెపు నర్సయ్య, పాలెపు గంగారాం, నరేందర్ కేకే, కృష్ణమూర్తి, రవి కిరణ్, మధు, బెజగం గంగాధర్, నరేష్ పాల్గొన్నారు.

వేల్పూర్ : మండల కేంద్రంలో, పచ్చలనడ్కుడ, రామన్నపేట్ గ్రామాల్లో జ్యోతిబాపూలే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవల పురుషోత్తం, జిల్లా ఆర్టీయే సభ్యుడు రేగుల రాములు, మాజీసర్పంచ్ నీరడి భాగ్య, తీగల మోహన్, మాజీ ఎంపీటీసీలు మొండి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ రవీందర్, కాంగ్రెస్ నాయకులు నరేందర్, రమణ, మల్లేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ : జిల్లా రైతు సంఘం కార్యదర్శి పల్లపు వెంకటేష్, సీపీఎం పార్టీ పట్టణ పార్టీ కార్యదర్శి పూతడి ఎల్లయ్య పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టి.భూమన్న, గంగారాం, గణేష్, మీర్‌ఖాన్, కుల్దీప్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలో జ్యోతిబాపులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం, ఆర్టీసీ సాయన్న, నితిన్, వినోద్, లాలయ్య, సాయిలు, రమేష్ పాల్గొన్నారు.

నవీపేట : బస్టాండ్ సమీపంలో మహాత్మ జ్యోతిబాపులే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనవికాస్ సేవాసంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, సూరిబాబు, సాయిలు, దేవరాజ్ తదితరులున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

బోధన్‌రూరల్ : జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్, బహుజన నాయకులు ధూప్‌సింగ్, విద్యాసాగర్, రవి శంకర్ గౌడ్, జయశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్, బాల్కొండ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అంబేద్కర్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని పెర్కిట్‌లో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ పౌండేషన్ అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్ జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రమేష్‌గౌడ్, కొండి రాంచందర్, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.


కోటగిరిలో నివాళిఅర్పిస్తున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ


మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పరామర్శిస్తున్న మాజీమంత్రి

బోధన్‌రూరల్,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబాన్ని శుక్రవారం మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాతృమూర్తి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్, గిర్దావర్ గంగారెడ్డి, సంజీవ్ కుమార్, రవి కిరణ్, సాలూర షకీల్, మధు, బస్వరాజ్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాము, ఏరాజ్‌పల్లి సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బోధన్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాదేశాయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రావు దేశాయ్ కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు. ఇటీవల వారి పెద్ద కుమారుడు ప్రీతమ్ దేశాయ్ గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం ఆయన వెంకటేశ్వర్ రావు దేశాయ్ కుటుంబాన్ని పరామర్శించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

● సీఐ వెంకటనారాయణ


పోలీసుల అదుపులో నిందితుడు

బోధన్‌రూరల్,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడినా, ఆడినా కఠినచర్యలు తప్పవని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని బీటీనగర్‌లో షేక్‌సయీద్ అనేవ్యక్తి బీటీనగర్‌లోని అతని ఇంటికి ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడన్నారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపామన్నారు. తాను జిల్లా కేంద్రానికి చెందిన ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడించే ముజీబ్, సచిన్ అనే వారితో కలిశానన్నారు. బోధన్‌లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడడానికి ముజీబ్ ఐడీ క్రియేట్ చేశాడన్నారు. ఆ ఐడీ ద్వారా బోధన్‌లోని కొంతమంది యువకులు, కాలేజి పిల్లలను గుర్తించి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారితో ఆన్‌లైన్‌లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించే వాడని వివరించారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందితుడు సయీద్‌ను అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించామని అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, బ్యాంక్ అకౌంట్‌లు సీజ్ చేశామని సీఐ తెలిపారు.

ఎన్‌ఆర్ఐ పాలసీకి సలహా కమిటీ వేయడం అభినందనీయం


మాట్లాడుతున్న కోటపాటి

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):ఎన్‌ఆర్ఐ పాలసీ రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సలహాకమిటీని నియమించడాన్ని స్వాగతిస్తున్నామని ప్రవాసభారతీయ హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు, ఎంఆర్‌డబ్ల్యుఎఫ్ న్యాయ సలహాదారుడు వి. బాలయ్య అన్నారు. ఆర్మూర్‌లోని ఎంఆర్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న సమగ్ర ఎన్‌ఆర్ఐ పాలసీ, సంక్షేమ చర్యలకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారన్నారు. గల్ఫ్ కార్మికులు స్వదేశానికి తిరిగి వచ్చి చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో 2008లో సమగ్ర సర్వే చేసి పరిష్కార మార్గాలను అప్పటి ప్రభుత్వానికి విన్నవించామన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి గల్ఫ్‌లో, తిరిగి వచ్చిన తర్వాత చనిపోయిన వారికి కూడా రూ. 5లక్షలు నష్ట పరిహారం వర్తింపజేయాలన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే జలసంరక్షణ

● ఆలిండియా భూగర్భ జలశాఖ అదనపు కమిషనర్ సీపీ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ రెడ్డి

వర్ని, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జలాలను పెంచడానికి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దేశాయ్ చర్యలు చేపట్టారని ఆలిండియా భూగర్భ జలశాఖ అదనపు కమిషనర్ (ఢిల్లీ) సీపీరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వర్ని మండలం జాకోర గ్రామంలో వాటర్‌షెడ్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ఏ కార్యక్రమం చేపట్టినా అందులో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ముందుకు రాకపోతే ఏ కార్యక్రమం కార్యరూపం దాల్చదని తేల్చి చెప్పారు. శ్రమదానం, కంట్రిబ్యూషన్ చేసే వారికి రూ.25లక్షలు, ఒక కప్ అందజేయనున్నట్లు ప్రకటించారు. జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. వాటర్ షెడ్ జాయింట్ కమిషనర్ నర్సింలు మాట్లాడుతూ తెలంగాణలోని ఏడు జిల్లాలో ఏడు గ్రామాలను ఎంపిక చేసి రూ.2కోట్ల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ పంపు హౌస్‌కు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మహ్మద్ షకీల్, డీఆర్‌డీవో సాయాగౌడ్, విండో ప్రెసిడెంట్ దశరథ్, చంద దత్తు, రమేష్ గౌడ్, గణేష్, ఎంపీడీవో పాల్గొన్నారు.

పెగడాపల్లిలో వివాహిత ఆత్మహత్య

బోధన్‌రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామానికి చెందిన ప్రేమలత(35)అనే వివాహిత గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెగడాపల్లి గ్రామానికి చెందిన ఏరాజ్‌పల్లి సాయిలు అనే వ్యక్తితో వివాహం అయిందన్నారు. అప్పటి నుంచి ప్రేమలతను ఆమె బావ, తోటికోడళ్లు, కుటుంబ సభ్యులు ఆమను శారీరంగా, మానిసికంగా వేధింపులకు గురి చేస్తుండేవారన్నారు. దీంతో వారి వేధింపులు భరించలేక గురువారం అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మృతురాలికి సింధూజ, నవ్యశ్రీ అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

మెండోర, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి):రైతులు పండించిన వరిపంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని దళారుల చేత మోసపోవద్దని సావెల్ సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావెల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో వసంత్, ఏఈవోలు సంధ్య, సాయి, కార్యదర్శి మహేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆలూర్ :మండలంలోని మిర్ధాపల్లిలో శుక్రవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్మూర్ సొసైటీ చైర్మన్ కాటిపల్లి చిన్నముత్తెన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరిధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో వీడీసీ కోశాధికారి ఏలేటి పెద్ద సాయిరెడ్డి, లింబన్న, లింబాద్రి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి సురేష్ పాల్గొన్నారు.

మోస్రా : చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వివాదం ఏర్పడింది. ధాన్యం ఓ వైపు వర్షంలో తడుస్తుందని బాధపడుతుంటే ఈ నిల్వలని వదిలిపెట్టి సిబ్బంది ఇతరుల రైతుల వద్ద కొనుగోలు చేసి ఇతర రైతులను ఇబ్బంది పెడుతున్నారని కారేగావ్ రైతులు ప్రాథమిక సహకార సంఘం ముందు ఆందోళన చేశారు. విషయం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు అశోక్ చేరుకుని జరిగిన విషయం తెలుసుకుని మరోసారి ఇలాంటి తప్పు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో చెత్రు సింగ్, శివ కారేగావ్ రైతులు పాల్గొన్నారు.


చందూర్‌లో రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

నవీపేట : మండలంలోని యంచలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అధికారులు కోరారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని దోబీఘాట్ ప్రాంతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కాపెల్లి చిన్నముత్తెన్న ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సర్మే నవీన్, డైరెక్టర్లు కలిగోట లక్ష్మీనారాయణ, చేపూర్ గణేష్, సడాక్ గంగాధర్, సంఘ అధ్యక్షుడు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండలంలోని రెంజర్ల సొసైటీ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా సొసైటీ చైర్మన్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఆర్వోలు శ్రీధర్, గజానాన్, ఎంపీడీవోలు, చైర్మన్‌లు సూరజ్, రైతులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపునర్సయ్య తెలిపారు. శుక్రవారం సొసైటీ వద్ద చైర్మన్ బర్మ చిన్న నర్సయ్యతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

రెంజల్,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): ఎస్ఐ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో మండలంలో ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎలాంటి కేసుల్లోనైనా, గ్రూపు తగదాలలో నేరాల్లో పాలు పంచుకోకూడదని అన్నారు. భవిష్యత్‌లో ఎవరైనా నేరాల్లో పాలుపంచుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని అన్నారు. రౌడీ షీటర్ కలిగి ఉండి 10ఏళ్లుగా ఎలాంటి నేరాలు లేకపోతే వారిపై రౌడీషీటర్ ఎత్తివేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి డీఎస్పీని కలిసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

తాడ్వాయి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం తాడ్వాయి సదాశివనగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం తమ వంతు సహకారం పోలీసులకు ఎల్లప్పుడు ఉంటుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి అన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవీపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తడగామ కాలనీకి చెందిన తోకల గంగాధర్ (45)అనే వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు ఎస్ఐ వినయ్ తెలిపారు. ఈ నెల 9న మండల కేంద్రంలోని శివాజీచౌక్ సమీపంలో బైక్ వెనుక నుంచి ఢీకొనడంతో గంగాధర్‌కు తీవ్ర గాయాలు అయిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గంగాధర్ చికిత్స పొందుతూ మృతి చెందాడని, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంట్లో చెలరేగిన మంటలు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన మతిన్ ఇంట్లో అర్ధరాత్రి 2గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. పెద్దఎత్తున మంటలు చేలరేగడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు,ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.మొదటి అంతస్తులు మతిన్ కుటుంబ సభ్యులు నివసిస్తుండగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. పోలీసులు ప్రమాదానికి గల కారణాలను ఆరాతీస్తున్నారు.

33 కేవీ విద్యుత్ లైన్ పునరుద్ధరణ

లింగంపేట, ఎప్రిల్11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్పలి సంగారెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని బొల్లారం గ్రామాల మధ్య కొంత కాలంగా నిలిచిపోయిన 33కేవీ విద్యుత్ లైన్‌ను శుక్రవారం పురుద్దరించినట్లు విద్యుత్‌శాఖ ఎస్‌ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయన వెంట డీఈఈ విజయసారథి, ఏడీఈ మల్లేషం, ఏఈ హరీశ్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కుప్పలపై పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): రహదారిపై ఆరబెట్టిన ధాన్యం కుప్పలు కనబడక మోటార్ సైకిల్ పడిపోవడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఒకటి పెద్ద కొడప్‌గల్‌లో చోటు చేసుకుంది. పెద్ద కొడప్‌గల్ గ్రామానికి చెందిన కమ్మరి పండరి అంజనీ సప్తాహ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా పెద్దకొడప్‌గల్ శివారులో మోటార్ సైకిల్‌ను పండరి కుప్పపై నుంచి నడపడంతో తలకు తీవ్రగాయ మైంది.

సమాచార సేవాకేంద్రం సందర్శన

భిక్కనూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవాకేంద్రాన్ని శుక్రవారం మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌కు చెందిన జియో ఇన్ఫర్మెటిక్ విద్యార్థులు సందర్శించారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ దేశలోనే సురక్షిత ప్రాంతం కావడంతో ఇక్కడ ఈ కేంద్రాన్ని స్థాపించడం జరిగిందన్నారు.

ఫిష్ మార్కెట్‌కు స్థలం కేటాయించాలని వినతి

లింగంపేట, ఎప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఫిష్ మార్కెట్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం మత్స్యకారులు తహసీల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా డైరెక్టర్‌లు సాయిలు, అశోక్‌లున్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యాచరణ

దోమకొండ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి):దోమకొండ ఫోర్ట్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2024-25 కార్యాచరణ శుక్రవారం దుబంగ్లాలో నిర్వహించినట్లు ట్రస్ట్ మేనేజర్ బాబ్జి తెలిపారు. ఈ సందర్భంగా పలువురి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడివో ప్రవీణ్ కుమార్, ఏవో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాళ్లు

వర్ని, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాకోర గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వాటర్‌షెడ్‌లో ఇంటి వస్తువులు కొనుగోలు చేశారు. నవీపేటకు చెందిన సంతోషిణి అనే గ్రామ సంఘం మహిళ ఈ వస్తువులను తక్కువ ధరకే విక్రయించడంతో కొనుగోలుదారులు పోటీపడ్డారు. కేంద్ర, రాష్ట్ర అధికారులతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఈ స్టాళ్లను పరిశీలించారు. డిటర్జంట్, లిక్విడ్, ఫినాయిల్, డిష్‌వాష్, ఫ్లోర్ క్లీనర్, ఇంటి వస్తువులను అమ్మారు.

పొతంగల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా గోపిలక్ష్మి

కోటగిరి,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా గోపిలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా సుమలత పని చేశారు.

కోస్లీలో పోషణ్ పక్వాడా

నవీపేట, ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, టీచర్లు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్ : బోధన్ మండలంలోని సంగెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడాలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడాలో భాగంగా తల్లులకు చిరు ధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.

వేల్పూర్ : మండలంలోని అక్లోర గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు సూపర్‌వైజర్ ఉషారాణి చేతుల మీదుగా సీమంతాలు జరిపించారు.

అంగన్‌వాడీలో కుళ్లిన కోడిగుడ్డు

ఏర్గట్ల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తొర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్డు కలకలం రేపింది. ఇద్దరు బాలింతలు కోడిగుడ్లు తీసుకున్నారు. మరుసటి రోజు చూడగా గుడ్లు పూర్తిగా కుళ్ళి పోవడంతో అవాక్కయ్యారు. నిర్వాహకురాలిని వివరణ కోరగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సమాధానమిచ్చారని వారు తెలిపారు. గతంలో ఏర్గట్లలో కూడా కుళ్ళిన కోడిగుడ్లు రాగా నామమాత్రంగా సెంటర్‌లను విజిట్ చేసి ఎలాంటి చర్యలు చేపట్టలేదనే ఆరోపణలున్నాయి.

హనుమాన్ జన్మదినోత్సవానికి

ముస్తాబైన ఆలయాలు

• నగరంలో వీర హనుమాన్ విజయయాత్రకు ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ దూతగా ఆంజనేయస్వామి జగత్ ప్రసిద్ధి గాంచారు. త్రేతాయుగంలో రాముడికి అండగా ఉంటూ రావణాసురుడిని సంహరించి సీతను రామయ్యకు అప్పచెప్పి తన వంతు బాధ్యతను నెరవేర్చుకున్న చిరంజీవిగా భక్తులు ఆరాధిస్తారు. ప్రతీయేటా చైత్ర పౌర్ణమి నాడు ఆంజనేయస్వామి జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. హనుమంతుడు భక్తులకు అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని మానసిక ఉత్సాహాన్ని అందిస్తూ ముందుకు నడుపుతాడని విశ్వసిస్తారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామిగా త్రేతా యుగం నుంచి కలి యుగం వరకు చిరంజీవిగా భక్తులు స్వామిని పూజిస్తారు. హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో స్వామికి అభిషేకాలు, విశేష తమలపాకు పుష్పార్చన నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. స్వామికి ఇష్టమైన సింధూరాన్ని సమర్పించి ఆ సింధూరాన్ని భక్తులు ధరిస్తే సకల దోషాలు తొలగిపోయి స్వామి అనుగ్రహం లభిస్తుందని శాస్త్రం చెబుతుంది. గ్రహచార రీత్యా ఆంజనేయస్వామికి శని వారం పూజలు నిర్వహించడం వల్ల శనిదోషాలు తొలగి పోయి దైవ అనుగ్రహం ఉంటుందని పండితులు పేర్కొంటున్నారు. స్వామికి ఇష్టమైన రోజునే హనుమాన్ జన్మ దినోత్సవం రావడంతో ఆలయాల్లో విశేష పూజాది కార్యక్రమాలకు వేదిక అయ్యాయి.

ముస్తాబైన ఆలయాలు..

హనుమాన్ జన్మ దినోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. స్వామికి ప్రీతికరమైన రోజే జన్మదినం రావడంతో గ్రామాలు మొదలుకొని మండల, పట్టణాల వరకు ఉన్న అన్ని హనుమాన్ ఆలయాల్లో రంగులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఆలయాల్లో ఉదయం నుంచి పూజాదికార్యక్రమాలతో పాటు అన్నదానాలకు ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చలువ పందిళ్లు, షామియానాలు, మంచి నీటి సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. పలు ఆలయాల్లో భక్తులు హనుమాన్ ఛాలీసా, సుందరకాండ పారాయణం, భజనలు చేసుకోవడానికి ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని సారంగపూర్ హనుమాన్ ఆలయం, గోల్ హనుమాన్, బోధన్ మారుతి హనుమాన్ మందిర్, ఆర్మూర్‌లోని జంబి హనుమాన్ మందిర్, కంఠేశ్వర్ బై పాస్‌లోని రోకడ హనుమాన్, బొబ్బిలివీధిలోని చీర్ హ నుమాన్, గాజుల్‌పేట్‌లోని నల్లహనుమాన్, హనుమాన్ జంక్షన్‌లోని 54 అడుగుల హనుమాన్ మందిరం, పాటేదార్ గల్లీలోని నల్లహనుమాన్, పెద్దరాంమందిర్ వద్దగల నల్లహనుమాన్, బ్రహ్మపురిలోని గణేష్ హనుమాన్, చిన్నాపూర్‌లోని హనుమాన్ మందిర్, కమ్మర్‌పల్లిలోని గండి హనుమాన్, తదితర హనుమాన్ ఆలయాల్లో విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో హనుమాన్ జన్మ దినానికి ముస్తాబు చేశారు.

కాషాయమయంగా మారిన నగర వీధులు

హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నగర వీధులన్నీ కాషాయమయంగా మారాయి. వీధుల్లో ప్రతీ గల్లీకి రెండు హనుమాన్ మందిరాలు ఉండటంతో హనుమాన్ మందిరాలను కాషాయ జెండాలతో అలంకరించారు. దీంతో పాటు వీర హనుమాన్ విజయ యాత్రలో భాగంగా యాత్ర జరిగే ప్రాంతాల్లో కాషాయ జెండాలను ఏర్పాటు చేశారు. ఆలయాలతో పాటు ప్రతీ ఇంటికి స్వామి జన్మదినాన్ని పురస్కరించు కొని కాషాయ జెండాలు ఎగరవేయడం మంచిదని పేర్కొనడంతో ప్రతీ ఇంటా కాషాయ జెండాలతో రెపరెపలాడుతున్నాయి.



సారంగాపూర్ ఆలయం



గోల్ హనుమాన్

వీర హనుమాన్ విజయ యాత్రకు ఏర్పాట్లు పూర్తి

హిందూ సంస్థల ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా వీర హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలని విశ్వ హిందూ పరిషత్, హిందూ వాహిణి, భజ రంగ్ దళ్ ప్రత్యేక ప్రచార సాధనాలతో ముమ్మరంగా ప్రచారం చేశారు. వీరహనుమాన్ విజయయాత్ర ప్రారంభమయ్యే కంఠేశ్వర్ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటలకు విజయయాత్రలో భాగంగా కంఠేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభిస్తారు. కంఠేశ్వర్ నుంచి బయలు దేరే యాత్ర పాలిటెక్నిక్ కళాశాల, సుభాష్‌నగర్, నిర్మల హృదయ, హమాల్‌వాడి, నాందేవ్‌వాడ, ఫ్లైఓవర్ బ్రిడ్జి, దేవి మాత ఆలయం, దేవీరోడ్ చౌరస్తా, గాంధీచౌక్, నెహ్రూ పార్క్, పెద్దబజార్ చౌరస్తా, ఆర్యసమాజ్ మీదుగా గోల్ హనుమాన్ వరకు సాగనుంది. యాత్రలో హిందూ సంస్థ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థల నాయకులు పాల్గొనన నుండటంతో అన్ని ఏర్పాట్లు చేశారు.

డిచ్‌పల్లి మండలంలో ఆలయాల ముస్తాబు



ముస్తాబైన 40 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం



ముస్తాబైన డిచ్‌పల్లి కాశీ విశ్వనాథ ఆలయం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడో పోలీస్ బెటాలియన్ హనుమాన్ ఆలయం, మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయంలోని భారీ హనుమాన్ విగ్రహం, ధర్మారం(బి) వెంకటేశ్వర స్వామి ఆలయం, ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ నిర్వాహకులు నేడు శోభాయాత్ర నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సలాబత్‌పూర్ అంజన్న ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం

మద్నూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మూడు రాష్ట్ర సరిహద్దుల్లో కొలువైన అంజన్న ఆలయంలో ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నుంచి ఉత్సవాలు ఆలయ నిర్వాహకులు ప్రారంభించారు. ఇక్కడ కొలువైన అంజన్న భక్తుల పాలిట కొంగు బంగారంగా బాసిల్లుతున్నాడు. మండలంలోని సలాబత్‌పూర్‌లో కొలువైన అంజన్న విశేష పూజలు అందుకుంటున్నాడు. మూడు రాష్ట్రాలైన తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులో వెలిసిన అంజన్న కోరికలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. అభయాంజనేయ స్వామిగా భక్తులు కొలుస్తారు. ఆంజనేయ స్వామి జన్మోత్సవాన్ని పురస్కరిం చుకొని నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. శతాబ్దాల చరిత్ర గల ఈ ఆలయనికి పరిసర పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి పూజలు చేస్తుంటారు. సమర్థ రామదాసు ప్రతిష్ఠించిన విగ్రహం ఎంతో మహిమాన్వితుడుగా పేరు ఉన్న ఆంజనేయస్వామి మూడు రాష్ట్రాల సరిహద్దులోనీ మద్నూరు మండలంలో సలాబత్ పూర్ ప్రాచీన కాలం నుంచి ఈ ప్రదేశం భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తుంది. 400 సంవత్సరాల క్రితం ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు చెబుతున్నాయి. చత్రపతి శివాజీ మహారాజ్ గురువైన సమర్థ రామదాసు ఈ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పూర్వీకులు చెబుతున్నారు. ఈ ఆలయానికి ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఆయా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం ఏడు కోట్లు కేటాయించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 70 కోట్లు ఇటీవల కేటాయించారు. దీంతో ఆలయాన్ని అభివృద్ధి దిశగా పనులు సాగుతున్నాయి. ఈపాటికి కళ్యాణ మండపం పనులు పూర్తయ్యాయి. ఆంజనేయ స్వామి జన్మోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదటిరోజు జన్మోత్సవం రెండో రోజు కుస్తీ పోటీలు మూడో రోజు జాతర కార్యక్రమాలు జరుగుతుంటాయి. బ్రహ్మోత్సవానికి వచ్చే భక్తుల కోసం తెలంగాణ, మహారాష్ట్ర, ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులను వేశారు.



ఆలయంలోని మూలవిరాట్ విగ్రహం

ఫేటా..ఫేట్...

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

• ఆంజనేయులు, ఎస్సై, గాంధారి



ఆంధ్రజ్యోతి: మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు?

ఎస్సై: మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు ప్రతీ ఒక్కరు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలోకి వెళ్లాలి. ఎలాంటి చెడు అలవాట్లకు బానిసకాకుండా తల్లిదండ్రులు చెప్పిన విధంగా మంచిగా ఉంటే భవిష్యత్తు బాగుంటుంది. గంజాయి మత్తు పదార్థాల జోలికి వెళ్లకపోవడం చాలామంచిది. ప్రతీ ఒక్కరు ఎలాంటి వాటికి దూరంగా యువత ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానంలోకి వెళ్లవచ్చు.

ఆంధ్రజ్యోతి: మండలంలో రోడ్డుప్రమాదాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగంతో బైకులు నడపడంతోనే ప్రమాదాలు జరుగుచున్నాయి. గాంధారిలో డివైడర్ ఉన్న ఇంకా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలాసార్లు వాహనదారులకు సూచించాం. జనాలు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో మెల్లిగా వెళ్లాలని సూచించారు. ప్రతీ ఒక్క వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. అదే విధంగా బైక్‌కు ఇన్సూరెన్స్ ఆర్‌సీ ఉండాలి. మైనర్లకు బైకులు ఇస్తే తల్లి దండ్రులే బాధ్యత వహించాలి.

ఆంధ్రజ్యోతి: మండలంలోని సీసీ కెమెరాలు ఏర్పాటులో ప్రజలు ముందుకు వస్తున్నారా?

ఎస్సై: మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అవగాహన కల్పించాం. సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు ప్రజలు సహకరిస్తున్నారు

ఆంధ్రజ్యోతి: గాంధారి పోలీసుస్టేషన్‌లో సిబ్బంది పూర్తిగా ఉన్నారా?

ఎస్సై: గాంధారి పోలీసుస్టేషన్ పరిధిలో ఇప్పటికి సిబ్బంది పూర్తిగా ఉన్నారు. ఎలాంటి ఇబ్బంది లేదు.

• (గాంధారి, ఆంధ్రజ్యోతి)

జ్యోతిబా పూలేలా విద్యార్థులు రాణించాలి

• టీయూలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి • పాల్గొన్న హైకోర్టు రిటైర్డు జడ్జి సీతారామమూర్తి



మాట్లాడుతున్న రిటైర్డు జడ్జి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సత్య శోధక్ సమాజ్ 1873లో స్థాపించి సమానత్వ సమాజం కోసం జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారని దళితులు వెనకబడిన తరగతుల జాతుల కోసం, అంటరాని తనం వ్యతిరేకించి సమానత్వం కోసం పోరాడిన ధీరుడు జ్యోతిబాపూలే అని రిటైర్డు హైకోర్టు జడ్జి మాందాత సీతారామమూర్తి అన్నారు. జ్యోతిబాపూలే జ యంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో బీసీ సెల్ డైరెక్టర్ ప్రొ. ఆరతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. జ్యోతి బాపూలే స్త్రీల విద్యా కోసం మార్గదర్శకంగా ఉండి భారతదేశంలో మహిళల విద్యాకు అడ్డం కులు తొలగించడానికి పోరాడి 1848లో తన భార్య సావిత్రి బాయి పూలేతో కలిసి దేశంలో మొదటి బాలికల పాఠశాలను పూణేలో స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సహించడం ద్వార సమాజంలో స్త్రీల స్థానం మెరుగు పర్చారన్నారు. రిజిస్ట్రార్ యాదగిరి మాట్లాడుతూ 19వ శతాబ్దంలో తరతరాల అంధకారం వర్ణవిభజన, కులాల దొంతరల మధ్యన నలుగుతున్న అంధకారం సమాజంను నిలదీసిన గొప్ప సామాజిక సాంఘిక విప్లవకారుడు జ్యోతిబాపూలే అని ఆయన సేవలను కొనియాడారు. వర్సిటీలలో విద్యాను అభ్యసి స్తున్న విద్యార్థులు చరిత్రను చదవడం కాదు, జ్యోతిబాపూలే విధంగా చరిత్ర సృష్టించలన్నారు. నిచ్చెన మెట్ల సామాజిక వ్యవస్థలో దళితులు వెనుకబడిన వర్గాలు, మహిళల హక్కుల కోసం పూలే చేసిన సేవలుమరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో డా.ప్రవీణ్ మామిడాల, డా.ఏ.పున్నయ్య, డా.స్వప్న, డా. నీలిమ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పీజీ పరీక్షల టైం టేబుల్ విడుదల

డిచ్‌పల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని 5ఏళ్ల ఇంటిగ్రెటెడ్ పీజీ,ఏపీఈ, ఐఎంబీఏ, ఐపీసీహెచ్ 6,8,10 థియరి, రెగ్యూలర్ బ్యాక్‌లగ్ పరీక్షల టైం టెబుల్ కంట్రోలర్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ పరీక్ష లు ఏప్రిల్ 23నుంచి మే 3వరకు జరుగుతాయని కంట్రోలర్ తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్ సైట్ సంప్రదించాలని సూచించారు.

ఎంఏడ్ పరీక్షల టైం టేబుల్ విడుదల

వర్సిటీ పరిధిలోని ఎంఏడ్, 1వసెమిస్టర్ టైం టెబుల్ పరీక్షల నియంత్రణాధికారి సంపత్ కుమార్ విడుదల చేశారు. ఏప్రిల్ 16 నుంచి ఈ పరీక్షలు 24 వరకు జరుగుతాయని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించాలని సూచించారు.

టీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే వేడుకలు



టీయూ సెంట్రల్ లైబ్రరి వద్ద పూలే చిత్రపటానికి నివాళ్లు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు శుక్రవారం టీయూలో ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యు డు అమృత్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూలే చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హరినాథ్, నవీన్, అక్షయ్, లెనిన్, రాకేశ్ పృథ్వి, రాము, మధు, అలోక్, పాల్గొన్నారు.



పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కన్నులపండువగా పెద్దమ్మ కల్యాణం

భిక్కనూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవంలో బాగంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జాతర కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జాతరలో బాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్దమ్మ- పెద్దిరాజుల ఉత్సవ విగ్రహాలను ఉంచి అమ్మ వారి కల్యాణాన్ని వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో పూజలు



కొచ్చేరి మైసమ్మ అమ్మవారు

నసురుల్లాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్ర జ్యోతి): నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొచ్చేరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

నిలిచిన ఆన్‌లైన్ సేవలు

• గడువు ముగుస్తుండటంతో ఆయోమయంలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు
• ఏర్గట్లలో కేవలం 148 దరఖాస్తులు



ఆన్‌లైన్‌లో స్వీకరించని దరఖాస్తు

ఏర్గట్ల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. గడువు ముగియనుండటంతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ రెండు రోజులుగా సాంకేతిక లోపంతో నిలిచిపోవడంతో లబ్ధిదారులు అయోమయంలో పడిపోయారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం గత నెల 17 నుంచి మార్చి 5 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తున్నామని అంతే కాకుండా ఈ అవకాశాన్ని పొడగిస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఏప్రిల్ 14 వరకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు వీలు కల్పించారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్‌లు, ఈబీసీలు దరఖాస్తులు చేసుకోవాలంటే తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు కావడంతో లబ్ధిదారులు మీ సేవ కేంద్రాలకు వెళ్ళి దరఖాస్తులు చేసుకున్నాక అవి అప్రూవల్ వచ్చినప్పటికిని గడవుపు ముగియనుండటంతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలకు వరుస సెలవులు ఉండటంతో మీ సేవ కేంద్రాలతో పాటు, ఆన్‌లైన్ కేంద్రాల వద్ద ఆవాశాహులు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ అంత రాయం ఏర్పడటంతో నిరుస్సా పడి వెనుతిరుగుతున్నారు. కొన్ని మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ కేంద్రాల నిర్వాహకులు ఆన్‌లైన్ పనిచేయక పోవడంతో కేంద్రాలను మూసివేసుకునే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా గత నెల ప్రారంభమైన ఈ పథకానికి మండలంలో ఇప్పటి వరకు కేవలం 148 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఏదేమైన గడువు సమీపిస్తుడంటంతో లబ్ధిదారలు దరఖాస్తుల స్వీకరణ మరికొద్ది రోజులు పొడగిచాలని కోరుతున్నారు.

ఈ నెల 14 వరకు దరఖాస్తుల స్వీకరణ

• వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, ఏర్గట్ల



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 14 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నాము. గడువు పెంపు విషయంలో మాకు ఎలాంటి ఆదేశాల రాలేదు. మండలంలో ఇప్పటివరకు మండలంలో 148 మంది లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించాము.

ఆర్మూర్‌లో 'రామ్‌రాజ్' షోరూం



షోరూం ప్రారంభోత్సవ దృశ్యం

నిజామాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వస్త్రరంగంలో పేరెన్నికగన్న 'రామ్‌రాజ్ కాటన్ షోరూం ఆర్మూర్‌లోని మామిడిపల్లి ఎక్స్ రోడ్డులో వున్న ఖండేష్ కాంప్లెక్స్‌లో ఏర్పాటైంది. దీనిని శుక్రవారం ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. శ్రీదేవి అసోసియేట్స్ (ఇండి యా) ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మురికి సరస్వతి దీప ప్రజ్వలనం గావించగా, ఆ సంస్థ ఎండీ మురికి సత్యనారాయణ తొలి కొనుగోలును స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ.. బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షించడానికి రామ్‌రాజ్ కొత్తగా యాంటీ బాక్టీరియల్ ధోతీలను ఆవిష్కరించిందని వివరించారు. తాము తయారు చేసే అన్ని ఉత్పత్తులు మృదువైన కాట న్‌వస్త్రంతో తయారు చేయ బడ్డాయని, వీటిని వస్త్రరంగంలో నిపుణులు రూపొందించారని పేర్కొన్నారు. ధోతీలు, చొక్కాలు, బనియన్లు దక్షిణ భారతదేశంలోనే కాకుండా ఉత్తర భారతదేశంలో, ఇతర దేశాల్లో కూడా విక్రయిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ధోతీల అమ్మకాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక కంపెనీ రామ్‌రాజ్ అని వివరించారు.

డ్రైనేజీ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి



మురుగు కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ పరిధిలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని డ్రైనేజీ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. నగరంలో డ్రైనేజీ కాలువలు, పూడికలు తీయక పోవడంతో చెత్తా, నీరు నిలువ ఉండటం చూసి మున్సిపల్ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీలు కొత్త కాలువలు సీసీ, బీటీ రోడ్లు అవసరం ఉన్నచోట్ల నిర్మించాలని ముఖ్యంగా రోడ్డు మరమ్మతులు చేప ట్టాలని కమిషనర్‌కు సూచించారు. వేసవిలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్‌గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డివిజన్ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం తన సొంత నిధులతో వేయించిన బోర్లను మున్సిపల్ అధికారులకు స్వాధీనం చేస్తూ వాటికి మీటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డివిజన్ విస్తరిస్తున్న కారణంగా ఎలక్ట్రిక్ స్థంభాలు, వీధిదీపాల కొరత ఏర్పడుతుందని స్తం భాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జైకుమార్, ఏఈ భూమేష్, మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ కార్పొరేటర్ సాయివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు విడుదల



గెలుపొందిన న్యాయవాదులు

నిజామాబాద్ లీగల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):జిల్లా బార్ అసోసి యేషన్ 2025-26 వార్షిక సంవత్సరానికి జరిగిన ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల అధికారులు జె.వెంకటేశ్వర్, ఆర్ఎస్ఎల్‌గౌడ్, ఏ.సుదర్శన్, సహాయ ఎన్నికల అధికారులు సాయంత్రం ఫలితాలను వెల్లడించారు. అధ్యక్ష పదవికి ఎం.సాయరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రెంజర్ల సురేష్, దిలీప్‌లకు సమాన ఓట్లు రావడంతో చెరి ఆరు నెలలు పదవిలో ఉంటారు. జనరల్ సెక్రెటరీ పదవికి మానిక్‌రాజు, జాయింట్ సెక్రెటరీ జి.ఝాన్సీరాణిలు ఎన్నిక కాగా, కోశాధికారిగా నారా యణదాసు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్‌గా మంజిత్‌సింగ్, లైబ్రెరీ సెక్రెటరీగా శ్రీమాన్, మహిళా రిప్రెజెంటేటీవ్‌గా రమాదేవి, ఈసీ మెంబర్లుగా శంకర్, అయ్యూబ్, బిక్షపతి, నారాయణ, ఇంతియాజ్, సుజిత్‌కుమార్, ప్రవీణ, వెంకటేష్, అఖిలలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు విఘ్నేష్, మధుసూదన్‌గౌడ్, బిట్ల రవి, సీనియర్ న్యాయవాదులు జి.తులసీదాస్, పరుచూరి శ్రీధర్, కృపాకర్‌రెడ్డి, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన జిల్లా టీఎన్‌జీవోస్ నాయకులు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తలసేమియా బాధితుల కోసం టీఎన్‌జీవోస్ నాయకులు రక్తదానాన్ని నిర్వహించారు. హైదరా బాద్‌లోని టీఎన్‌జీవోస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రక్తదానం శిబిరంలో జిల్లా టీఎన్‌జీవోస్ నాయకులు రక్తదానాన్ని నిర్వహించారు. వేసవికాలంలో రక్తం కొరత దృష్ట్యా జిల్లాకు చెందిన టీఎన్‌జీవోస్ నాయ కులను రక్తదానం చేసేలా ప్రోత్సహించామని జిల్లా టీఎన్‌జీవోస్ అధ్య క్షుడు సుమన్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, శశికాంత్‌రెడ్డి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్యం షాపుల మూసివేత

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి సంద ర్భంగా శనివారం మద్యం షాపులను మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ సూపరిం టెండెంట్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు మద్యం షాపులు మూసి ఉంటాయని తెలిపారు. వైన్స్‌షాపుల యజమానులు మద్యం షాపులను తెరిచి ఉంచితే కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం షాపులతో పాటు కల్లుడిపోలు, బార్‌లు మూసి ఉంచాలని అన్నారు.

గిరిరాజ్ కళాశాలలో

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):గిరిరాజ్ కళాశాలలో కామర్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి హాజర య్యారు. సమాజంలోని అన్ని రంగాలలో కామర్స్ విద్యార్థులకు అవకా శాలు అందుబాటులో ఉన్నాయని ఆ దిశగా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగరత్నం, బీబీఏ విభాగాధిపతి రంజిత, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు. గిరిరాజ్ కళాశాలలో శుక్రవారం జ్యోతిభాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి జ్యోతిభాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గిరిరాజ్ కళాశాల రసాయన శాస్త్ర పీజీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది శుక్రవా రం ఐఐసీటీ (భారత రసాయన విజ్ఞాన సంస్థ)కు విజ్ఞాన విహార యా త్ర కోసం వెళ్లారు. పరిశ్రమలో వాడే నవీన సాంకేతిక పద్ధతుల గురించి ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ రాజేందర్‌రెడ్డి వారికి వివరించారు. సుమారు 50 మంది పీజీ విద్యార్థులు, రసాయన శాస్త్ర అధ్యాపకులు రాజేష్, రమణ, తదితరులు ఈ విహార యాత్రలో పాల్గొన్నారు.

న్యూ అంబేద్కర్ భవన్ మరమ్మతులు మరిచిన అధికారులు



న్యూ అంబేద్కర్ భవన్‌లో కూలేందుకు సిద్ధంగా ఉన్న సీలింగ్

● పెచ్చులూడుతున్న పైకప్పు
● పట్టించుకోని అధికారులు



నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో నిర్వహించే మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు వేదికగా ఉన్న న్యూ అంబేద్కర్ భవన్ మరమ్మతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదివరకు రైల్వే కమాన్ వద్ద ఉన్న పాత అంబేద్కర్ భవన్‌లో, రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మహ నీ యుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించేవారు. పాత అం బేద్కర్ భవన్ శిథిలావస్థకు చేరగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కూ డా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పదేళ్ల క్రితం నిర్మిం చిన న్యూ అంబేద్కర్ భవన్‌లో ప్రస్తుతం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కానీ మరమ్మతులు మాత్రం మర్చిపోయారు. న్యూ అంబేద్కర్ భవన్ నిర్వాహణ మున్సిపల్ అధికారులు ప్రస్తుతం నిర్వ హిస్తున్నారు. కానీ నిర్వా హణ సక్రమంగా లేకపోవ డంతో అది కూడా క్రమం గా శిథిలావస్థకు చేరుకుం టుంది. న్యూ అంబేద్కర్ భవన్‌లో సీలింగ్ మొత్తం పాడైపోయి ఊడిపోయే పరిస్థితుల్లో ఉన్నా మరమ్మ తులు మాత్రం చేయడం లేదు. శుక్రవారం నిర్వహిం చిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా కలెక్టర్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నప్పటికీ అక్కడక్కడ సీలింగ్ ఊడిపోయిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడు సీలింగ్ కిందప డుతుందో తెలియని పరిస్థితుల్లో ఉండగా అధికారులు మాత్రం మర మ్మతులు చేయించకపోవడంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల పాత అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకల సందర్భంగా దళిత సంఘాలు పాత అంబేద్కర్ భవన్‌ను మరమ్మతులు చేయించాలని కలెక్టర్‌ను సమా వేశంలో కోరగా ఆయన నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగానే నిర్మించినప్పటికీ సరైన నిర్వాహణ లేక న్యూ అంబేద్కర్ కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికైనా అధికారులు కల్లు తెరచి మరమ్మతులు చేయించాలని సంఘాల నాయకులు కోరుతున్నారు.

50 ఏళ్ల తర్వాత.. ఒక చోట కలిసిన బాల్య మిత్రులు



ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఇప్పుడా.. అప్పుడా.. 50 ఏళ్ల క్రితం నాటి మిత్రులు ఒక్కచోట కలిశారు. 1975 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా దూద్‌గాం సీఎస్ఐ మిషనర్ పాఠశాలలో చదువు కున్న వారంతా శుక్రవారం నిర్మల్ సమీపంలోని సిర్గాపూర్ వద్ద గల ఫామ్ హౌస్‌లో గెట్ టు గెదర్‌లో పాల్గొన్నారు. తమకు చిన్నప్పుడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని వారి అనుభవాలు పంచుకున్నారు. చాలా మంది తమ తోటి సహచరులు మరణించగా వారి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ కూడా అయ్యారు. పిల్లలు, మనుమలు, మను మరాళ్లు అయిన తరువాత ఇన్నేళ్లకు చిన్ననాటి మిత్రులు ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్‌లో తాము చది విన పాఠశాల అభివృద్ధికి ఏదైనా సహాయం చేయాలని నిర్ణయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వృద్ధాప్యంలో వారంతా పిల్లల్లా మారిపోయి సంబరంగా గడిపారు. కార్యక్రమంలో మునిగెల సూర్యం, రమాదేవి, స్వర్ణ, రాజేశ్వర్, తార, బెన్నీ, సారథి సహా 20 మంది మిత్రులు ఒకచోట కలుసుకున్నారు.

పూలే ఆశయాలను కొనసాగించాలి

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిభాపూలే ఆశయాలను కొన సాగించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల మహాత్మ జ్యోతి రావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా బడు గు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిభాపూలే అని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిభాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లోగల జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల్లో జ్ఞానం పెంపొందించుకోవడం కోసం పూలే కృషి చేశారని అన్నారు. బీసీలందరూ ఐక్యమ త్యంగా ఉండి సమాజంలో బీసీలపై జరుగు తున్న అన్యాయాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అంబిక సత్యనా రాయణ, బొబ్బ నర్సింహారావు, జ్యోతి నారా యణ, కోయేడి నర్సింలు, పురుషోత్తం, రాజు, శంకర్, రాజేశ్వర్, నాగేశ్వర్‌రావు, విష్ణు, బిందు, లక్ష్మీయాదవ్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో...

టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సోలోమాన్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మధుసూదన్, పీవో పద్మజ, డిపో మేనేజర్లు ఆనంద్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో...

ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. బోర్గాం చైరస్తా వద్ద పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు కనుక ప్రమోద్, నాంపల్లి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో...

మాలమహానాడు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. నగరంలోని వినాయ క్‌నగర్‌లో జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ కులనిర్మూలనకు అంట రానితనం నిర్మూలనకు కృషి చేశాడని అన్నారు. కార్యక్రమంలో మాలమహా నాడు జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైనిగంగారాం, బంగారు సాయిలు, సక్కి విజయ్‌కుమార్, రమేష్, ప్రభంజన్, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో...

దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో సబ్బనిలత, శ్రీనివాస్, సంజీవ్, అనీల్‌కుమార్, నర్సింలు, సత్యనారాయణ, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్ :జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా తాహెర్‌బిన్ హందాన్ మాట్లా డుతూ మహాత్మ జ్యోతిబాపూలే ఆనాటి సమాజంలో అంటరానితనానికి, కులవ్యవ స్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి, జావిద్ అక్రమ్, రత్నాకర్, వేణు రాజ్, నరేందర్‌గౌడ్, సంతోష్, ఉషా, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సిరికొండ : తూంపల్లి గ్రామంలో మండల స్థాయి అధికారులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజన గాయకుడు మహేందర్ పూలే విద్యా వ్యాప్తికి చేసిన సేవలను పాట రూపంలో వివరిం చారు. సత్యాశోధక్ ఎడ్యూకేషన్ సొసైటి అధ్యక్షులు నర్సయ్య పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఏపీఓ రాజశేఖర్, ఏపివో పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఇటీవల తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిపేట మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించారని కొత్తగా వచ్చిన ప్రిన్సిపల్ కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఎలాంటి అభియోగాలు లేకుండా వారిని తొలగించడం సరికాదని కావున వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే కళాశాల ఎదుట టెంట్ వేసి అక్కడే నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూదేవి, హనుమాన్‌దాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'వాటర్‌షెడ్ పథకంలో మంజూరైన పనులను పూర్తిచేయాలి'

సిరికొండ ఎప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : వాటర్‌షెడ్ పథకంలో మంజూరైన పనుల న్నింటినీ విజయవంతంగా పూర్తి చేసుకుంటే కొత్త కొత్త పథకాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి కపిల్ జాదవ్ అన్నారు. సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో వాటర్‌షెడ్ యాత్రను మొబైల్ వాహనాన్ని శుక్రవారం కపిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ షెడ్ ద్వారా జీవనోపాధి అవకాశాలు లభిస్తాయని ప్రాజెక్టుఅదికారి కపిల్‌జాదవ్ ప్రజలకు వివరించారు. జిల్లాలో సిరికొండ,వర్ని మండలాల్లోని కొన్ని గ్రామాలను వాటర్‌షెడ్ పథకంలో ప్రభుత్వం ప్రధానమంత్రి కృషి సంచాయ్‌యోజన పథకంలో ఎంపిక చేసిందన్నారు. సిరికొండ మండలంలో 12 గ్రామాలను ఎంపిక చేసి వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని వివరించారు. మండలంలోని 12 గ్రామాల్లోని మహిళా సంఘాలకు కోటి 60లక్షల నిధులను వడ్డీ లేని రుణాలుగా పంపిణీ చేసిందని చెప్పారు. రైతులకు యంత్ర పరికరాల కోసం కోటి 60 లక్షలను మంజూరు చేసిందని, ఈ నిధులతో రైతులకు 75 శాతం సబ్సిడీగాను,25 శాతం రైతుల విరాళాలతో పరిక రాలనుఎ అందజేయనున్నట్లు ఆయమన వివరించారు.19 లక్షలతో 12 గ్రామాల్లోని వాటర్‌షెడ్ కమీటీలకు కుర్చీలు,టెంట్లు , వంట సామాగ్రిని అంద జేశామని ఆయన చెప్పారు. రెండులక్షల అరువైవేలతో గడ్కోల్లో షెడ్డును నిర్మించి ఇవ్వడం జరిగిందని కపిల్‌జాదవ్ చెప్పారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు మండ లంలోని మిగిలిన గ్రామాల్లో కూడ వాటర్ షెడ్ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.అంతకు ముందు గ్రామంలో ర్యాలీ, శ్రమదానం చేపట్టారు. కార్యక్రమం లో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీవో పాల్గొన్నారు.



నిధుల మంజూరు పత్రాలను షబ్బీర్ అలీకి అందజేస్తున్న మంత్రి

ఉమ్మడి జిల్లా ఆసుపత్రుల అభివృద్ధికి రూ.85 కోట్లు మంజూరు

● నిధుల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి దామోదర

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్ల నిధులు మంజూరు చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రెటరి యేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధ్యక్షతన నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నిజామాబాద్‌లోని 750 పడకల ఆసుపత్రిలో ఒకేఒక్క ఫంక్షనల్ లిఫ్ట్ ఉందని రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన మంత్రి ఆసుపత్రికి రెండు అదనపు లిఫ్ట్‌లను మంజూరు చేయడంతో పాటు డ్రైనేజీ మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు నిధులు విడుదల చేశారు. జిల్లాలోని ఆసు పత్రుల మౌలిక సదుపాయాలు, సిబ్బంది ఇతర నిత్యవసర అవసరాల కోసం మొత్తం 63 కోట్లు మంజూరు చేశారు. కామారెడ్డిలోని 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సౌకర్యం లేదని షబ్బీర్ అలీ మంత్రికి తెలిపారు. వారంలోగా సిటీస్కాన్ అందుబాటులో ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యవసర అవసరాల కోసం కొత్త ట్రామా సెంటర్‌ను మంజూరు చేశారు. కామారెడ్డి జిల్లాలోని దోమ కొండలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 నుంచి 50 పడకలకు పెంచు తూ ఆమోదం తెలిపారు. సివిల్ పనులు, పరికరాల కోసం 22 కోట్లు మంజూరు చేశారు. కొత్తగా మంజూరైన సౌకర్యాలను ప్రారంభిం చేందుకు త్వరలోనే మంత్రి జిల్లాల పర్యటనకు రానున్నారు. ఈ మేరకు ఆరోగ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తూ తక్షణమే ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫరిదాబేగం, కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన సీపీ

బోధన్‌రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బోధన్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం పోలీసు కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలని, ద్విచక్ర వాహనదారులు త ప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు, గం జాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. సైబర్ మోస గాళ్ల నుంచి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గేమింగ్ యాప్‌ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటిక ప్పుడు వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వెంట ఏసీపీ శ్రీనివాస్, ఎస్‌హెచ్‌వో వెంకట నారాయణ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో తూంపల్లి యువకుడి మృతి

సిరికొండ ఎప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):నల్గొండ ఉమ్మడి జిల్లాలోని మిర్యాలగుడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరికొండ మండలం గోప్య నాయక్ తండాకు చెందిన మూడ్‌పీర్య (32) అక్కడికక్కడే మృతి చెందాడని తూంపల్లి గ్రామానికి చెందిన యువకులు చెప్పారు. మూడ్‌పీర్యకు రెండు హార్వెస్టర్లు ఉండడం వల్ల వరి పొలాలను హార్వెస్టింగ్ చేయడానికి ఉమ్మడి నల్గొండ జిల్లాకు వెళ్లినట్లు స్థానికులు చెప్పారు. మిర్యాలగుడకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనానికి ఢీకొనడం వల్ల పీర్య అక్కడికక్కడే మరణించాడని స్థానికులు చెప్పారు.

సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

సిరికొండ ఎప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం కొండాపూర్, సిరికొండ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. సిరికొండ మండలం కొండపూర్ గ్రామంలో అనారోగ్యానికి గురై ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీరడి శ్రీధర్ తెలిపారు. సిరికొండలో ఇద్దరికి ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని మంజూ రు చేయించారని నాయకులు దిగంబర్, సాయన్న తెలిపారు.

కంఠేశ్వర్ ఆలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):ప్రజల దాహార్తిని తీర్చడానికి సత్యసాయి సేవా సమితి ముందుకు వచ్చి నీలకంఠేశ్వర ఆలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం కంఠేశ్వర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ శ్రీనివాస్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు దాహార్తి తీర్చుకునేటువంటి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నా రు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి రవీందర్, సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, భాస్కర్, గంగాధర్, సం తోష్, దేవేందర్, మాదాని చందు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు





రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.150	రూ.270	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	: రూ.160	రూ.280	రూ. 310



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.93,700	రూ.85,500	రూ.980

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : గుడ్ బ్యాడ్ అగ్లీ (10.40, 1.35, 7.35, 10.10)
: మ్యాడ్ స్క్వేర్ (4.30)
స్ర్కీన్-2 : జాక్ (10.20, 1.15, 4.10, 7.05, 10.00)
స్ర్కీన్-3 : జాట్ (హిందీ) (10.00, 1.10, 4.20, 7.30, 10.40)
స్ర్కీన్-4 : అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (10.05, 1.10, 4.15, 10.25)
: ఫలక్‌నామాదాస్ (7.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : జాక్ (10.45, 1.30, 4.20, 7.20, 10.20)
స్ర్కీన్-2 : గుడ్ బ్యాడ్ అగ్లీ (1.40. 10.20)
: ఫలక్‌నామాదాస్ (4.30)
: అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (7.30)
స్ర్కీన్-3 : జాట్ (హిందీ) (11.00, 1.40, 7.30)
: అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (4.30, 10.30)

లలితామహల్ : జాక్ (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : గుడ్ బ్యాడ్ అగ్లీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : జాట్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మ్యాడ్ స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్